# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక




ఆయన చాన్స్ వస్తే
**వదిలిపెట్టను**
- మనసులో మాట చెప్పిన హెబ్బా పటేల్

4


సంపుటి : 01 | సంచిక : 170 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 20 మే 2026 | పేజీలు : 4




# టార్గెట్ కలెక్టరేనా..!


జనగామ జిల్లా ప్రజలతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు సరిగా లేదంటూ కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీ జనగామ జిల్లా ఆరోపిస్తోంది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత రెండు, మూడు రోజులుగా పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలను కలుస్తూ కలెక్టర్‌పై ఫిర్యాదులను వినతి పత్రాల రూపంలో అందజేస్తుంది. అయితే కలెక్టర్ వ్యవహార శైలి రాజ్యాంగబద్ధంగానే ఉందని పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బాహాటంగా మాట్లాడడం.. 'అసలు వారి టార్గెట్ కలెక్టరేనా..! జిల్లాలో పేరుకుపోయిన ఉన్న సమస్యలు వారికి కనిపిండం లేదా..' అని జిల్లాలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా

2

## ప్రజా సమస్యలు వారికి పట్టవా!?

- కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీపై పలు విమర్శలు
- కలెక్టర్ పనితీరుపై కాంగ్రెస్, బీజేపీ సంతృప్తి





## రైతుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- ఐకేపీ కేంద్రంలో రైతుల సమస్యల ఏకరువు
- సత్వర చర్యల కోసం అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పల్లా

3



## వడ్ల తూకం పక్కాగా ఉండాలి

- గింజ ఎక్కువ జోకినా చర్యలు తప్పవు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2

# టార్గెట్ కలెక్టరేనా..!

- ప్రజా సమస్యలు వారికి పట్టవా!?
- కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీపై పలు విమర్శలు
- కలెక్టర్ పనితీరుపై కాంగ్రెస్, బీజేపీ సంతృప్తి



జనగామ జిల్లా ప్రజలతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు సరిగా లేదంటూ కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీ జనగామ జిల్లా ఆరోపిస్తోంది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత రెండు, మూడు రోజులుగా పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలను కలుస్తూ కలెక్టర్‌పై ఫిర్యాదులను వినతి పత్రాల రూపంలో అందజేస్తుంది. అయితే కలెక్టర్ వ్యవహార శైలి రాజ్యాంగబద్ధంగానే ఉందని పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బాహాటంగా మాట్లాడడం.. 'అసలు వారి టార్గెట్ కలెక్టరేనా..! జిల్లాలో పేరుకుపోయిన ఉన్న సమస్యలు వారికి కనిపిండం లేదా..' అని జిల్లాలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా

## కలెక్టరేట్లో అసలేం జరుగుతోంది..!

'పేరు గొప్ప ఊరు దిబ్బ..' అన్నట్టుగా ఉంది జనగామ జిల్లా కేంద్రం పరిస్థితి. జిల్లా కేంద్రంగా ఏర్పాటైన జనగామలో అందుకు తగినట్టు వసతులు లేవనేది జగమెరిగిన సత్యం. అయితే జనగామ జిల్లా ఏర్పడిన తర్వాత మొదట దేవసేవ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత వినయ్ కృష్ణారెడ్డి, నిఖిల, శివలింగయ్య, రిజ్వాన్ బాషా జనగామ కలెక్టర్లుగా విధులు నిర్వర్తించారు. తాజాగా సందీప్ కుమార్ ఝా జనగామ 6వ కలెక్టర్ గా విధుల్లో ఉన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్లు పనితీరు ఎలా ఉన్నా.. వారు ఉద్యోగులను ఎంత ఇబ్బంది పెట్టినా ఇప్పటి వరకు ఎవరూ బయటకు రాకపోవడం గమనార్హం. కొందరైతే అధికారులకు నెల వారి టార్గెట్లు, బర్త్ డేలను అట్టహాసంగా నిర్వహించుకుని అధికారులు, జిల్లాలోని పలువురు కాంట్రాక్టర్లు, ప్రముఖుల ఆహ్వానించి ప్రత్యేక గిఫ్టులను టార్గెట్ కూడా పెట్టి ఇబ్బంది పెట్టారని కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. ఇక ఓ కలెక్టర్ అయితే దాదాపు 10 మందికిపైగా సీసీలను పెట్టుకుని నిత్యం జిల్లా కేంద్రం, మండలాల నుంచి కాసులపంట పండించుకున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే సందీప్ కుమార్ ఝా బాధ్యతలు చేపట్టిన తర్వాత వాటన్నిటికీ స్వస్తి పలికి పాలనలో పారదర్శకత చూపిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇందుకు ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమమే నిదర్శం. సామాన్యుడి ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా తనను కలవొచ్చనే సంకేతాన్ని కలెక్టర్ గ్రీవెన్స్ ద్వారా ప్రజల్లోకి పంపడంలో పూర్తిగా సక్సెస్ అయ్యారనే చెప్పవచ్చు. ఈ క్రమంలో ప్రజావాణి దరఖాస్తులు గణనీయంగా పెరిగాయి. ఇదిలాఉంటే కలెక్టరేట్ దబ్బాల (వనితా టీ స్టాల్), సెల్లార్లో ఉన్న పార్కింగ్ వాహనాల తొలగింపుపై కొంత దుమారం రేగింది. దీనిపై కలెక్టర్ కోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకున్నామంటూ.. రాజ్యాంగ బద్ధంగా పాలన కొనసాగిస్తున్నామంటూ గతంలో మీడియా ద్వారా వివరణ కూడా ఇచ్చారు.

## ఆయనే టార్గెట్..!

కలెక్టర్ బాధితుల రక్షణ పేరుతో ఏర్పడిన కమిటీ ఆయననే టార్గెట్ చేస్తూ ముందుకు సాగుతున్నట్టు తెలుస్తోంది. కలెక్టరేట్లోని క్యాంటిన్, వనితా టీ స్టాల్, డైరీ స్టాల్, పార్కింగ్, ధాన్యం కొనుగోళ్లు, ఇసుక, మట్టి రవాణా తప్ప జనగామ ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు.

## ఈ సమస్యలు పట్టవా..!

- జనగామ జిల్లా కేంద్రానికి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీరు కలుషితంగా ఉన్నా.. కనిపించడం లేదా! చీటకొడూరు డ్యాము ప్రక్షాళనకు ఎన్నికలకు ముందు అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇచ్చి హామీలు ఏమైనట్టు..!
- జనగామ పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లపై మాట్లాడే వారు లేరు. నిబంధలకు విరుద్ధంగా భూగర్భ జలాలను ఇష్టానుసారంగా వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసేవారు లేరు..!
- ఇంకా రైతాంగం, ట్రాఫిక్, విద్య, వైద్యం, పోటీ పరీక్షలు, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపు, స్కిల్ డెలప్ ప్రోగ్రామ్స్, సమాజానికి మంచి చేయాలనే సంకల్పం ఆలోచించే వారు లేరా..!
- ఇలాంటి అనేక సమస్యలను పక్కకు పెట్టి కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు ఇస్తున్న వారి విజ్ఞతకే వదిలేయాలని ప్రజలు అంటున్నారు. కలెక్టర్ మారినంత మాత్రాన సమస్యలు మారవని, అధికారులకు తోడ్పాటు అందిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తే ప్రజల మనసులో స్థానం సంపాదించుకోవచ్చని పలువురు విశ్లేషకులు అంటున్నారు.

## ప్రజా సేవకే ఆయన లక్ష్యం..

జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిబంధనలను అనుసరించి విద్య, వైద్యం, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. రెండు రోజుల కింద ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి కలెక్టర్ తీరును ప్రశంసించారు. ప్రభుత్వ పథకాలను పక్కాగా అమలు చేస్తూ ప్రజా సేవకు అనునిత్యం ముందుంటున్న కలెక్టర్ పై అసత్య ఆరోపణలు చేయడం తగదని హితువు పలికారు.

## స్వార్థం కోసమే ఆరోపణలు

కొందరు స్వార్థ ప్రయోజనాల కోసమే కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను టార్గెట్ చేసి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ జిల్లా నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి అన్నారు. ఇటీవల ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వార్థపరులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఇక కలెక్టర్ పై ఆరోపణలు చేస్తున్న వారిని ఏకంగా అర్బన్ నక్సలైట్లతో పోల్చారు. కలెక్టర్ వ్యవస్థకు న్యాయం చేస్తున్న క్రమంలో వారి ఆటలు సాగడం లేదు. ఆయనపై ఆరోపణలు చేస్తున్నారు.



# ఇండ్ల గణన ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మన చౌరాస్తా :** జనగణన 2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జనగామ మండలం పెద్ద పహాడ్ అలాగే జనగామ మున్సిపాలిటీ లోని 13వ వార్డులో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా చూడటం ఎన్యుమరేటర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం.. మొబైల్ యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలాన్నారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరా లు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ఎలాంటి దాపరికం లేకుండా ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలని, దీనివల్ల ప్రభుత్వానికి సరైన లెక్కలు అందుతాయన్నారు.

## ఎక్కువ తూకం వేస్తే చర్యలు



సివిల్ సప్లై, రవాణా, డీఆర్డీఓ, సహకార తదితర శాఖల అధికారులు అలాగే కేంద్ర నిర్వాహకులు సమన్వయంగా పని చేయడంతో పాటు అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణలు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి అయ్యేలా బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు . మంగళవారం జనగామ మండలం పెద్ద పహాడ్ లో ఏర్పాటు చేసిన PACS ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆసస్మికంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కావాలని, 41 కేజీ కంటే ఒక్క గింజ ఎక్కువ తూకం వేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరిపడా హమాలీ లని పెట్టుకొని కాంట ప్రక్రియ త్వరగా కావాలని, ప్రతీ కేంద్రానికి సరిపడా ట్రక్ లను ఏర్పాటు చేశామని, ఆలస్యం చేయకూడదని వెంట వెంటనే కాంట అయిన ధాన్యాన్ని లోడింగ్ చేపించాలన్నారు.

## తహసీల్దార్లకు కలెక్టర్ అభినందన

ప్రతి మంగళవారం భూ భారతి దరఖాస్తులను పరిష్కరించే అంశంపై జరిగే సమీక్ష సమావేశాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ భారతి దరఖాస్తులను పరిష్కరించడంలో తహసీల్దార్లు, వారి సిబ్బంది విస్తృతంగా కృషి చేయడం వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ తహసీల్దార్లను అభినందించారు. అనంతరం ఆయా మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

- **ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**
- **ఐకేపీ కేంద్రంలో సమస్యల పరిష్కారానికి సత్వర ఆదేశాలు**
- **సత్వర చర్యల కోసం అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పల్లా**



**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలం చుంచునకోట గ్రామ శివారులోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తక్షణమే స్పందించారు. కేంద్రంలో సరైన సదుపాయాలు లేకపోవడం, టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడం వల్ల నిల్వ ఉంచిన ఒడ్లు చెదలు పడుతున్నాయని, నెల రోజులుగా ధాన్యం పోసినా తరలించడం లేదని రైతులు మంగళవారం ఎమ్మెల్యేను అడ్డుకుని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వర్షాలు వస్తే పంట మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని కన్నీరు మున్నీరయ్యారు. రైతుల గోడును ఓపికగా విన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే జిల్లా కలెక్టర్, డీసీఎస్ఓ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య తీవ్రతను వివరించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని, వెంటనే ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోండి అని అధికారులకు తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, అన్నదాతకు కొండంత అండగా నిలిచిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చుంచునకోట రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ



చేర్యాల మండలం చుంచునకోట గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త యాట ఆగయ్య కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. యాట ఆగయ్య తన భార్య జగతమ్మతో కలిసి బైక్‌పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో జగతమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. ఆగయ్య గాయపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం చుంచునకోట గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భం గా ఆగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు.




# గిరిజన నాయకుల అరెస్టు సరికాదు

**ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామినాయక్**

**జనగామ, మన చౌరాస్తా :** రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమం సందర్భంగా జనగామ జిల్లాలో గిరిజన, బంజారా నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ఎల్ ఎస్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి రాజేందర్ నాయక్ అన్నారు. జిల్లాలో ఎల్ హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి నాయక్, జీవీఎస్ జిల్లా అధ్యక్షులు, ఎల్ హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కొర్ర రాజేందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, అలాగే ఎల్ ఎస్‌పీఎస్ జిల్లా నాయకులు వినోద్, శ్యామ్, జంపన్నను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ అక్రమ అరెస్టులతో మా ఉద్యమాలను, మా హక్కుల కోసం చేసే పోరాటాలను అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన నిరంకుశ వైఖరిని బయటపెడుతోందన్నారు. లంబాడ, గిరిజన సంఘాలను, ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరింత బలమైన ఉద్యమాలు చేపట్టి మా హక్కులను కాపాడుకుంటామని హెచ్చరించారు.

## జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మండల కేంద్రంలో మహిళల సాధికారత, అవగాహన సంక్షేమ కార్యక్రమాలకు దోహదపడే విధంగా జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ శీను ముఖ్య అతిథిగా హాజరై సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, మహిళా సంఘాల బలోపేతానికి ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి జెండర్ రిసోర్స్ సెంటర్ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడిఆర్డీఓ, ఎంపీడీవో వీరేశం, డీపీఎం, ఏపీఎం వేణు, ఏపీఓ కుమారస్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.





# ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎంపీ వినోద్ కుమార్

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** ఇటీవల ఎల్కతుర్తి కార్మెల్ స్కూల్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకులను కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పరామర్శించారు. అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఎల్కతుర్తి మండల మాజీ ఎంపీపీ తంగేడ శాలిని భర్త మహేందర్, సర్పంచుల ఫోరం ఎల్కతుర్తి మండల మాజీ అధ్యక్షురాలు గొల్లె మాధవి భర్త మహేందర్ తీవ్రంగా గాయపడి కాళ్లు విరగడంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనంతరం డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న వారిని వినోద్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు యేల్తూరి స్వామి, పో రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కడారి రాజు, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన, నీలా కొమురయ్య యాదవ్, మాజీ సర్పంచులు కుర్ర సాంబమూర్తి గౌడ్, ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల సమ్మయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల సుదర్శన్, మేకల బాబురావు, పెండ్యాల సుదర్శన్, తక్కలపల్లి బాబురావు, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, అంజాద్, సల్పల కుమారస్వామి, పాటి భగవాన్ గౌడ్ పాల్గొన్నారు.



# కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షల జనాభా కలిగిన కుమ్మరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం సంఘ సమావేశం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆఫీసులోనే రాష్ట్ర కన్వీనర్ ఏనుగుతల యాదగిరి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కొన్నే సిద్దయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల జనాభా కలిగిన కుమ్మరలను గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కుమ్మర్ల సమస్యలపై రాజకీయంగా ఆర్థికంగా వృత్తిపరమైన అవకాశాలు కల్పించడం లేదన్నారు. కుమ్మరుల అభివృద్ధి కోసం తెలంగాణ కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పాలకమండలి నియమించాలని కోరారు. కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని, అలాగే రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కుమ్మరలకు అన్ని రాజకీయ పార్టీలు సమ్మచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అనంతరం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన దాసారం శ్రీనివాస్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ఏనుగుతల సోమేష్, జిల్లా నాయకులు వంగపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ, మన చౌరాస్తా : తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షల జనాభా కలిగిన కుమ్మరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం సంఘ సమావేశం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆఫీసులోనే రాష్ట్ర కన్వీనర్ ఏనుగుతల యాదగిరి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కొన్నే సిద్దయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల జనాభా కలిగిన కుమ్మరలను గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కుమ్మర్ల సమస్యలపై రాజకీయంగా ఆర్థికంగా వృత్తిపరమైన అవకాశాలు కల్పించడం లేదన్నారు. కుమ్మరుల అభివృద్ధి కోసం తెలంగాణ కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పాలకమండలి నియమించాలని కోరారు. కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని, అలాగే రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కుమ్మరలకు అన్ని రాజకీయ పార్టీలు సమ్మచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అనంతరం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన దాసారం శ్రీనివాస్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ఏనుగుతల సోమేష్, జిల్లా నాయకులు వంగపల్లి కుమార్ పాల్గొన్నారు.



## ఆయనతో ఒక్క ఛాన్స్ వస్తే

# వదిలిపెట్టను..

సినీరంగంలో కథానాయికగా అడుగుపెట్టినప్పటికీ సరైన క్రేజ్ రావడం అంత సులభమేమి కాదు. అంతేకాదు వరుస సినిమాలతో మెప్పించినప్పటికీ స్టార్డమ్ అందుకున్న వారు చాలా తక్కువ మంది ఉన్నారు. అందులో హెబ్బా పటేల్ ఒకరు. గ్లామర్ పాత్రలు కాకుండా విభిన్నమైన కంటెంట్ కథలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేసింది ఈ ముద్దుగుమ్మ. గతంలో ఓ ఇంటర్వ్యూలో తన ఫేవరేట్ హీరో గురించి చెప్పకొచ్చింది. ఇప్పడు ఆ కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. హెబ్బా పటేల్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. కన్నడ చిత్రం 'అధ్యక్ష' (2014) ద్వారా వెండితెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. అదే ఏడాది 'అలా ఎలా' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. సుకుమార్ కథ అందించిన 'కుమారి 21F' (2015) సినిమా హెబ్బా కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ చిత్రంలో ఆమె నటన, బోల్డ్ క్యారెక్టరైజేషన్ యూత్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చిపెట్టాయి. రాత్రికి రాత్రే ఆమె స్టార్ సెలబ్రిటీగా మారిపోయారు. 'ఈడో రకం ఆడో రకం', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'అంధగాడు', 'మిస్టర్' వంటి చిత్రాలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, హెబ్బా పటేల్ డిఫరెంట్ జోనర్స్‌ను కూడా ట్రై చేశారు. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా ఆమె ఓటీటీ (OTT) ప్లాట్‌ఫార్మ్స్ వైపు కూడా అడుగులు వేశారు. 'మస్తీస్' (ZEE5), 'వ్యవస్థ' (ZEE5) వంటి వెబ్ సిరీస్‌లలో కీలక పాత్రలు పోషించి మెప్పించారు. రామ్ పోతినేని నటించిన 'రెడ్' సినిమాలో "దింతక దింతక" సాంగ్‌లో స్పెషల్ అప్పీరెన్స్‌తో మాస్ ఆడియన్స్‌ను అలరించారు. ఇటీవలే ఓదెల రైల్వే స్టేషన్ సినిమాతో మరో సక్సెస్ అందుకున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన హీరో గురించి వెల్లడించింది. అంతేకాదు అతడితో ఛాన్స్ వస్తే నటించేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపింది. ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ (Jr NTR) పై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంటర్వ్యూలో తన ఫేవరెట్ యాక్టర్ గురించి అడిగిన ప్రశ్నకు హెబ్బా పటేల్ ఏమాత్రం తడుముకోకుండా జూనియర్ ఎన్టీఆర్ పేరు చెప్పారు. తారక్ నటన, ఆయన పర్సనాలిటీ అంటే తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. 'కుమారి 21F' సినిమా టీజర్ లాంచ్‌కు ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా వచ్చినప్పటి నుండి ఆయనపై తనకు ప్రత్యేకమైన అభిమానం ఏర్పడిందని హెబ్బా గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ సినిమాతో నటించే అవకాశం వస్తే ఎలాంటి పాత్రకైనా సిద్ధమేనని హెబ్బా పటేల్ స్పష్టం చేశారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**